RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 21 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 175 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

తెలంగాణలో బీజేపీ దూకుడు మొదలైంది



- 'మా ఆట తెలంగాణలో మొదలుపెడుతున్నాం'
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలే బుద్ధి చెబుతారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది
- తెలంగాణతో పాటు మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు

దిల్లీ

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మరింత దూకుడు పెంచబోతోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో తమ రాజకీయ ఆట మొదలుపెడుతున్నామని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలను రాజకీయంగా నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణతో పాటు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోనూ కాంగ్రెస్ ఘోర పరాజయం చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ పరిస్థితులపై సరైన అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. భారతదేశాన్ని పదేపదే విమర్శించడం ఆయనకు అలవాటుగా - మిగతా3లో



యుద్ధాల వేళ భారత్ శాంతి సందేశం!

- సాంస్కృతిక బంధాలే ప్రపంచ శాంతికి భరోసా: ప్రధాని మోదీ
- పురానా ఖిలా వేదికగా తొలి ఎస్‌సీఓ నాగరికతల సంభాషణల వేదిక ప్రారంభం
- సభ్య దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి పిలుపు
- ప్రాచీన గ్రంథాల డిజిటలీకరణకు ఏఐ సాంకేతికత వినియోగించాలని సూచన
- ఉమ్మడి పరిశోధనలు, విశ్వవిద్యాలయాల మధ్య సహకారానికి ప్రతిపాదన
- బౌద్ధ వారసత్వం, సిల్క్ రూట్ ఆధారంగా హెరిటేజ్ సర్క్యూట్ల అభివృద్ధి
- సాంస్కృతిక ఉత్సవాలు, కళాకారుల మార్పిడితో దేశాల మధ్య సాన్నిహిత్యం

తెలంగాణ ఉద్యమంలో చుక్కా రామయ్య సేవలు

మరువలేనివి



- విద్యారంగంలో విశేష కృషి.. సామాజిక మార్పునకు బాటలు
- ఘనంగా పద్మశ్రీ చుక్కా రామయ్య శతజయంతి వేడుకలు
- 'మన చుక్కా రామయ్య వందేళ్ల పండుగ' పుస్తకం ఆవిష్కరణ
- చుక్కా రామయ్య ఎంతో స్వచ్ఛమైన వ్యక్తిత్వం కలిగిన విద్యావేత్త

హైదరాబాద్

ప్రముఖ విద్యావేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత చుక్కా రామయ్య వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, మేధావులు, ఆయన శిష్యులు, రాజకీయ ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా చుక్కా రామయ్య నివాసానికి చేరుకుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చుక్కా రామయ్య తనదైన బోధనా శైలితో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని కొనియాడారు. ఐఐటీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ అందిస్తూ విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, - మిగతా3లో

తెలంగాణలో భూముల రీసర్వేపై

కొత్త మార్గదర్శకాలు



- ఆరు దశల్లో భూ సర్వే ప్రక్రియ
- సర్వేకు నాలుగు రోజుల ముందే రైతులకు నోటీసులు
- అభ్యంతరాలు పరిష్కరించాకే తుది గెజిట్ నోటిఫికేషన్

హైదరాబాద్

తెలంగాణలో భూముల రీసర్వే నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బంది అనుసరించాల్సిన విధివిధానాలతో కూడిన ఉత్తర్వులను చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) లోకేశ్ కుమార్ విడుదల చేశారు. గ్రామాల వారీగా భూ రికార్డుల పరిశీలన, భూముల కొలతలు, అభ్యంతరాల పరిష్కారం, - మిగతా3లో



భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ప్రపంచ దేశాల ఆసక్తి

- మరో 8-9 ద్వైపాక్షిక ఒప్పందాలకు అవకాశం
- భారత్‌లో డిజైన్, పరిశోధన కేంద్రాల ఏర్పాటుపై అమెరికా సంస్థల దృష్టి
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్
- తాను ఏ దేశానికి వెళ్లినా భారత్‌తో ఎఫ్‌టీఏ కుదుర్చుకోవాలనే అభ్యర్థనలు వస్తున్నాయి

సొంత ఆదాయమే పంచాయతీల

అభివృద్ధికి కీలకం

- ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడటం తగ్గించుకోవాలి
- తెలంగాణ పంచాయతీల సొంత ఆదాయంలో 53.6 శాతం స్థానిక పన్నుల వాటా
- ఏపీలో స్థానిక పన్నుల వాటా 60.4 శాతం



హైదరాబాద్

గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతమై, స్వయం సమృద్ధి సాధించినప్పుడే గ్రామీణ అభివృద్ధి వేగవంతమవుతుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టం చేసింది. ఇందుకోసం స్థానిక సంస్థలకు ఆర్థిక అధికారాలు, నిధులు, పరిపాలనా సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని సూచించింది. గ్రామీణ స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులు, ఆదాయ వనరులు, నిధుల వినియోగంపై రూపొందించిన నివేదికలో పంచాయతీల పనితీరును విశ్లేషించింది. 2022-23 నుంచి 2024-25 వరకు దేశవ్యాప్తంగా 2.25 లక్షల గ్రామ పంచాయతీల ఆర్థిక గణాంకాలను ఆర్బీఐ పరిశీలించింది. ఇందులో తెలంగాణకు చెందిన 12,994 - మిగతా3లో

ఎవరి ఆకలి తీరడం లేదో

దేశానికి తెలుసు!



- మోదీ వ్యాఖ్యలకు రాహుల్ ఘాటు కౌంటర్.. ప్రభుత్వ ఆర్థిక విధానాలపై విమర్శలు
- పారిశ్రామికవేత్తలపై ప్రధాని వ్యాఖ్యలతో రాజకీయ దుమారం
- విమానాశ్రయాలు, ఓడరేవులు కొందరి చేతుల్లోనే: రాహుల్ ఆరోపణ
- నోట్ల రద్దు, జీఎస్టీతో చిన్న వ్యాపారాలకు నష్టం: కాంగ్రెస్ విమర్శ



సీఈసీ, ఈసీ నియామక చట్టంపై రీకాల్ పిటిషన్ తిరస్కరణ!

- ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనమే విచారిస్తుంది: సీజేఐ సూర్యకాంత్
- ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణయం
- గతంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన ద్విసభ్య ధర్మాసనం
- జస్టిస్ దత్తా, జస్టిస్ శర్మ మధ్య భిన్నాభిప్రాయాలు
- సీఈసీ, ఈసీల ఎంపిక కమిటీ కూర్పుపై న్యాయస్థానంలో విచారణ
- న్యాయమూర్తి పదవీ విరమణ చేసినా విచారణకు అడ్డంకి లేదన్న సీజేఐ

పట్టాలెక్కనున్న తొలి స్వదేశీ బుల్లెట్ ట్రైన్!

- 2027 చివర్లో తొలి సర్వీసుకు సన్నాహాలు.. సూరత్--వాపి మధ్య ప్రారంభం
- 2027 మధ్య నాటికి ట్రాక్ ట్రయల్స్ ప్రారంభించే లక్ష్యం
- గంటకు 280 కి.మీ. వేగంతో ప్రయాణం
- BEML, ICF సంయుక్తంగా దీ28 రైలు తయారీ
- 8 కోచ్‌లు.. ఒకేసారి 557 మంది ప్రయాణించే అవకాశం
- ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు
- ముంబయి--అహ్మదాబాద్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గింపు



మహాన్ న్యూస్

ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ఉన్నప్పుడు, బీసీలకు ఎందుకు ఉండకూడదు?

మోటో : “అందరికీ రక్షణ – బీసీలకు సమాన న్యాయం” రచన : పేరం అలేఖ్య బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది భారత రాజ్యాంగం యొక్క ప్రధాన సూత్రం సమానత్వం. చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం స్పష్టంగా చెప్తుంది. కానీ ఆచరణలో ఆ సమానత్వం బీసీలకు అందుతుందా అనేది నేడు మన ముందు ఉన్న ప్రధాన ప్రశ్న. ఒక వర్గం వారిపై దాడి జరిగినప్పుడు దానిని అట్రాసిటీగా పరిగణించి ప్రత్యేక చట్టం కింద విచారణ జరుగుతుంది. అది సరైనదే. బాధితులకు రక్షణ ఉండాలి. కానీ అదే తరహా దాడి బీసీ వ్యక్తిపై జరిగినప్పుడు మాత్రం అది సాధారణ కేసుగా మిగిలిపోతుంది. దాడి ఒకటే, బాధ ఒకటే, కానీ న్యాయం మాత్రం వేరు వేరుగా ఉంటుంది. ఇది సమానత్వమా? బీసీలపై దాడులు జరగడం లేదని ఎవరూ చెప్పలేరు. పొలం వివాదంలో బీసీ రైతుపై దాడి, చిన్న వ్యాపారి పై బెదిరింపు, బీసీ మహిళలపై వేధింపులు, కులం పేరుతో అవమానించడం వంటి ఘటనలు సమాజంలో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అయినా వారికి ప్రత్యేక చట్టపరమైన రక్షణ లేకపోవడం ఒక లోపంగా భావించాలి. ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయాలి. మేము ఎవరికీ ఉన్న చట్టాన్ని రద్దు చేయమని కోరడం లేదు. వారికి ఉన్న రక్షణ వారికి ఉండాలి. అది వారి హక్కు. మేము కోరుకుంటున్నది అదే రక్షణ బీసీలకు కూడా వర్తించాలని మాత్రమే. ఒకరికి భోజనం పెట్టి మరొకరికి పెట్టకపోవడం సమానత్వం కాదు. ముఖ్యంగా బీసీ మహిళల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వారిపై దాడి జరిగినప్పుడు, కులం పేరుతో అవమానం జరిగినప్పుడు వారికి అండగా నిలిచే ప్రత్యేక చట్టం లేదు. అందుకే బీసీ మహిళలకు ప్రత్యేక రక్షణ అవసరం. కాబట్టి ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా పరిశీలించాలి. మా డిమాండ్లు: 1. బీసీల కోసం ప్రత్యేకంగా బీసీ అట్రాసిటీ నిరోధక చట్టం తీసుకురావాలి. 2. బీసీలపై దాడి జరిగినప్పుడు వెంటనే కేసు నమోదు చేసి, వేగవంతమైన విచారణ జరపాలి. 3. బాధిత బీసీ కుటుంబాలకు న్యాయ సహాయంతో పాటు ఆర్థిక సహాయం అందించాలి. 4. బీసీ మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. మా పోరాటం గొడవ కోసం కాదు, ద్వేషం కోసం కాదు. సమానత్వం కోసం. చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. రక్షణ అందరికీ ఒకేలా ఉండాలి. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలి. “అందరికీ రక్షణ – బీసీలకు సమాన న్యాయం” పేరం అలేఖ్య బీసీ మహిళా



రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో చికోడు విద్యార్థినుల ప్రతిభ

అండర్--14 బాలికల విభాగంలో మెదక్ జిల్లాకు తృతీయ స్థానం



మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 20: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హత్నూర మండలం దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్--14 వాలీబాల్ పోటీల్లో చికోడు పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కే. హారిక, ఏ. శ్యామల మెదక్ జిల్లా జట్టు తరఫున పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. బాలికల అండర్--14 వాలీబాల్ విభాగంలో మెదక్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థినులను చికోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

: నీలం మధు ముదిరాజ్..

నిన్న హెలిప్యాడ్ వద్ద సీఎంకి ఘనస్వాగతం

పలికి ఆయనతో కలిసి పాదయాత్ర చేసిన నీలం..



సిద్దిపేటలో గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం పలికిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. సభకు భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజల మధ్య సీఎం రేవంత్ రెడ్డితో కలిసి నీలం పాదయాత్ర చేసారు. ప్రజలకు అభివాదం చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భరోసా కల్పించేలా ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. సిద్దిపేట సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని నీలం మధు అన్నారు.

రాజంపేట రోడ్డులో మంజీరా తాగునీటి చాంబర్‌లో చెత్త వేయడం సరికాదు

లితాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురయ్యే

ప్రమాదం -- ఎంఐఎం నాయకుడు నజీర్ అహ్మద్‌లి

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్: 20 సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట నుంచి బైపాస్ రోడ్డు మార్గంలో ఉన్న మంజీరా తాగునీటి పైప్‌లైన్ చాంబర్‌లో కొందరు కాలనీవాసులు చెత్తాచెదారం వేయడం పట్ల ఎంఐఎం నాయకుడు నజీర్ అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు. చాంబర్‌లో చెత్త వేయడం వల్ల తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఈ నీటిని సంగారెడ్డి, కంది ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కలుషిత నీటి కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు. ఈ సమస్యపై సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్‌తో పాటు రాజంపేట ఫిల్టర్ బెడ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాగునీటి



చాంబర్‌లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, చాంబర్‌ను శుభ్రపరచి తాగునీటి సరఫరా కలుషితం కాకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి త్యాగరాజన్ కృషి అమోఘం

: ఎంఈఓ శేఖర్ మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక నవంబర్ 20 పెద్ద శంకరంపేట్ ప్రతినిధి తెలంగాణ స్టేట్ -‘మిషన్ టెన్త్ క్లాస్ – చదువుకో తెలంగాణ’ మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ -ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం పెద్ద శంకరంపేట: పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా 50 సంవత్సరాల క్రితం ఆర్. త్యాగరాజన్ స్థాపించిన శ్రీరామ్ గ్రూప్, గ్రామీణ పేదల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందిస్తోందని పెద్ద శంకరంపేట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శేఖర్ కొనియాడారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు చేపట్టిన ‘మిషన్ టెన్త్ క్లాస్ – చదువుకో తెలంగాణ (2025–26)’ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పులబోయిన శశికాంత్, కుమ్మరి అభిలాష్ తల్లిదండ్రులకు ఎంఈఓ శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష చేతుల మీదుగా తలా రూ. 10,000 చొప్పున చెక్కులను అందజేశారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు:ఈ సందర్భంగా ఎంఈఓ శేఖర్ మాట్లాడుతూ.. శ్రీరామ్ గ్రూప్ కేవలం వ్యాపార రంగానికే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు సంస్థ ఖర్చు చేసే ప్రతి రూపాయి పేద విద్యార్థుల భవిష్యత్తులో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ



కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శిరీష, ఉపాధ్యాయులు దయానంద్, సుధీర్, సత్యకుమార్, లక్ష్మణ్, హన్మండ్లు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నారాయణఖేడ్ బ్రాంచ్ మేనేజర్ పూర్ణచందర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు సూర్యప్రకాష్, బాసాడ రాజు, సేల్స్ ఆఫీసర్లు కల్లేటి రమేష్ గుప్తా, చీటీ భూమేష్, రవీందర్, బైండ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం దశమి రోజున మా ఇంటిలో కర్నాటి కళా కాంప్లెక్స్లో నోము

వ్రతము కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి చంద్రకాంత్ ధర్మపత్ని చైతన్య మనవరాలు

ఈరోజు గురువారం దశమి రోజున మా కర్నాటి కళా కాంప్లెక్స్లో నోము వ్రతము జరుపుకోవడం జరిగింది ఈ యొక్క పూజా కార్యక్రమంలో నా ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ నా కోడలు చైతన్య నా మనవరాలు కలస్వి పూజ కార్యక్రమంలో కూర్చుని సత్యనారాయణ స్వామి వ్రతము మరియు కేదారేశ్వరి అమ్మవారి నోమునునోచుకోవడం జరిగింది మరియు ఇంత మంచి కార్యక్రమాన్ని మా ఇంటి పంతులుగారు బ్రాహ్మణుడు శ్యామ్ పంతులుగారు వారి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతము మరియు కేదారేశ్వరి అమ్మవారి నోములు జరుపుకోవడం సంతోషంగా భావిస్తున్నాను ప్రతి సంవత్సరం దశమి లేదా పౌర్ణమి రోజున జరుపుకోవాలని ఆనవాయితీగా మా అమ్మానాన్న మా తాత మా నాయనమ్మ సుమారు 100 సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా నోము కోవడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని చాలా దిగ్విజయంగా జరిపించిన నా కూతుర్లు నలుగురు నా పెద్ద కూతురు, క్యా సా అనూష, రెండవ కూతురు భారత వందన, మూడవ కూతురు కటికల సాధన, నాలుగవ కూతురు పాల ది అశ్విని, నలుగురు కూతుళ్లు అహర్నిశలు కృషిచేసి రకరకాల పువ్వులతో అలంకరించి దిగ్విజయంగా సత్యనారాయణ స్వామి వ్రతము మరియు కేదారేశ్వరి అమ్మవారి నోమును నోచుకోవడం జరిగింది ఈ నోములు వ్రతాలు మా నాన్న కర్నాటి వంశ పెద్దలు మా అందరికీ మార్గదర్శకులు మా నాన్న కర్నాటి మనోహర్ మా పిన్ని కర్నాటి మీనాక్షి పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ పద్మశాలి కులస్తులు బస్తివాసులు అందరు పాల్గొని పూజలు అందుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి భోజన తాంబూలాలు స్వీకరించి ఇప్పుడే రాత్రి 9 గంటలకు బయలుదేరినారు వారి అందరి ఆశీర్వాదాలు పొందిన నేను అనగా కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో కర్నాటి అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

కాలేజీకి రాకుంటే అడ్మిషన్లు తొలగిస్తాం

హాజరు శాతం పెంచడానికిఅధ్యాపకుల కృషి



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :20-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ నియోజకవర్గం లోకేశ్వరం మండల్ లో గురువారము ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు హాజరు శాతాన్ని పెంచేందుకు విద్యార్థుల ఇండ్లబాట పట్టారు విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వెళ్తున్నామని చెప్పి తరగతులకు హాజరవడం లేదన్నారు సెల్ ఫోన్ మాయలో పడి అనవసరపు కాలయాపన చేస్తూ చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నారని వ్యాసనాలకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నిత్య తరగతులకు వచ్చేలా చూడాలని వాళ్లు ఏం చేస్తున్నారు ఓ కంట కనిపెట్టాలని సూచించారు సమాజంలో చదువు అవశ్యత తెలిపి విద్యార్థులలో ఆసక్తి పెరిగేలా గ్రామాల అధ్యాపకు లు సర్పంచులు ప్రజాప్రతినిధులు మైకుల ద్వారా దండోరా వేయించాలని కోరారు అధ్యాపకులు ఊరూ ఊరుతిరుగుతూ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు తేదీ పరీక్షల టైం టేబుల్ విడుదలైనది జనవరిలో ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నాయని ప్రతిరోజు విద్యార్థులకు కళాశాలకు పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌతమ్ సార్ విట్టల్ సార్ వినోద్ సార్ మహేందర్ సార్ పాల్గొన్నారు

మహాన్ న్యూస్

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా







జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిండశుక్రవారం చేవెళ్లలోని తీఎవఅ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా లేదా సహజంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే రైతులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులకు వివిధ బీమా పథకాలు అమలులో ఉన్నాయని, ఆయా పథకాల పరిధిలోకి రాని కుటుంబాలకు సైతం బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సహా అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరున జీవిత బీమా నమోదు చేసుకోవచ్చని, బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల పరిహారం అందజేయడం జరుగుతుందని వివరించారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసినప్పుడు వారికి అందాల్సిన బీమా మొత్తంలో వాటాలను నిర్దిష్ట శాతాల్లో నమోదు చేయాలని తెలిపారు. మైనర్‌ను నామినీగా ఎంపిక చేసినప్పుడు సంరక్షకుడి వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ద్వారా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బృందంలో మండల స్థాయి అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి ఉంటారని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, అర్హులు బీమా చేయించుకునే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు కుటుంబ సభ్యులు, నామినీల వివరాలతో శిబిరాలకు హాజరుకావాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో నెల రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించాలని కోరారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, రేషన్ కార్డు ఉన్నవారు తమకు అనుకూలమైన ప్రాంతంలో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ కార్యక్రమమని తెలిపారు. కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు భార్యాపిల్లలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ పథకం అండగా నిలుస్తుందన్నారు. గతంలో తన బంధువుల కుటుంబం ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు బీమా ద్వారా ఆర్థిక భరోసా లభించిన విషయాన్ని గుర్తుచేశారు. బీమాపై ప్రజల్లో ఉన్న అపోహలు, సంకోచాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నందున రేషన్ కార్డు కలిగిన అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని లేకపోయినా మన కుటుంబ సభ్యులు గౌరవంగా, ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ బీమా నమోదు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. సాధారణంగా జీవిత బీమా కోసం ప్రజలు ప్రతి సంవత్సరం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, అయితే ఈ పథకం ద్వారా ప్రభుత్వం కుటుంబ యజమాని పేరున బీమా ప్రీమియం చెల్లించి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం విశేషమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు సమత వెంకట్ రెడ్డి, సోనియా, ఆర్డీఓ పార్థసింహారెడ్డి, సీపీఓ సౌమ్య, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, నియోజకవర్గం స్పెషల్ అధికారులు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా లబ్ధిదారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ ఆంజనేయ సహిత ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ :20 సంగారెడ్డి పట్టణ శివారులోని గేట్‌వే మ్యానర్స్ వద్ద నూతనంగా నిర్మించిన నవగ్రహ ఆంజనేయ సహిత ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం మరింత పెంపొందాలని పేర్కొన్నారు. అనంతరం పాత కంది గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

5 లక్షల రూ. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం.



మహాన్ న్యూస్ తెగులు దినపత్రిక. తేది : 20-11-2026. నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి కుటుంబానికి ఒక భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఈ గ్రామపంచాయతీలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్. అజ్మీర సంకేత్ కుమార్, నీరజ్ కుమార్ ఎంపీడీవో, సర్పంచ్ సుష్మా రెడ్డి,పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ మరియు వార్డు సభ్యులు ఐకెపి వివో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాల కొరకు 21 నుండి సమ్మెబాట



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక నవంబర్ 20 పెద్ద శంకరంపేట్ ప్రతినిధి తెలంగాణ స్టేట్ మిషన్ భగీరథ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉందని వారు వాపోతున్నారు ఇట్టి సమస్యపై అధికారులను (ఏఈ, డిఈ) లను పలుమార్లు సంప్రదించిన ఎలాంటి స్పందన లేదని ఇట్టి సమస్యపై అధికారులు స్పందించకుంటే 21 నుండి విధులు బహిష్కరిస్తామని కార్మికులు చెప్పడం జరిగింది దీనిపై వెంటనే అధికారులు స్పందించాలని కోరుకున్నారు

కేసీఆర్ తోనే సోలిపేట కుటుంబం



మహాన్ న్యూస్ , దుబ్బాక, నవంబర్ 20: సిద్దిపేట బహిరంగ సభలో సీఏం రేవంత్ రెడ్డి స్వర్గీయ సోలిపేట రామలింగారెడ్డి పేరును తీయడంపై రామలింగారెడ్డి కుమారుడు సతీష్ రెడ్డి శానుకూలంగా స్పందిస్తూనే కేసీఆర్, సోలిపేట కుటుంబాల మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని తప్పుపట్టే ప్రయత్నం చేయొద్దని హితువు పలికారు. శుక్రవారం దుబ్బాక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 1969 నుంచి తెలంగాణ వచ్చేంత వరకు వందలాది మందిని పొట్టన పెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. సిద్దిపేటకు సీఏం వస్తుంటే ఇక్కడి ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురు చూశారని, ఆశలన్నీ వ్యక్తిగత విమర్శలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2004 లో దుబ్బాక ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఎంతో మంది పోటీ పడ్డప్పటికి కేసీఆర్ తో ఉన్న కుటుంబ బంధంతోనే రామలింగారెడ్డికి పార్టీ బీ ఫామ్ ఇచ్చి గెలిపించికున్నారని గుర్తు చేశారు. రామలింగారెడ్డి ఆకస్మిక మరణం తర్వాత మా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచి మనో ధైర్యాన్ని ఇచ్చింది మాజీ మంత్రి హరీష్ రావేనన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, అస స్వామి, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు పర్స దేవరాజు, కౌన్సిలర్లు దేవుని రాజు, నందాల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, శెట్టి కృష్ణంరాజు, పర్స స్వామి, అస రవి, రాయిని పాండు, చందు తదితరులు పాల్గొన్నారు

గురునాథ్ వెంకటేష్ బేవూర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

సర్ గురునాథ్ వెంకటేష్ బేవూర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 20 నవంబర్ 1888 రోజున జన్మించినాడు మరణము, 2 డిసెంబర్ 1950 ఒక భారతీయ సివిల్ సర్వెంట్ ఆయన రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో పనిచేసినాడు మరియు భారతదేశ తపాలా మరియు టెలిగ్రాఫ్ విభాగానికి మొదటి భారతీయ డైరెక్టర్గా నియమితులయ్యాడు ఆ తర్వాత ఆయన ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గా పనిచేసినాడు అయ్యా గురునాథ్ వెంకటేష్ బేవూర్ కేసి ఐ ఈ ఎస్ భారతదేశం యొక్క 1989 స్టాంపు పై గురునాథ్ వెంకటేష్ బేవూర్ పోస్ట్ మరియు టెలిగ్రాఫ్ శాఖ డైరెక్టర్ జనరల్ పదవీకాలం 1934 నుండి 1941 వరకు భారత వైస్రాయ్ నిర్వాహక మండలి సభ్యుడు పదవీకాలం జూలై 1946 నుండి అక్టోబర్ 1947 వరకు రాచరిక యునైటెడ్ కింగ్డమ్ యొక్క జార్జ్ జనరల్ గవర్నర్ దిస్ పాయింట్ ఇండియా మరియు ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ పదవీకాలం 1948 నుండి 1950 లో పదవిలో ఉన్నాడు వ్యక్తిగత వివరాలు పుట్టింది 20 నవంబర్ , 1888 రోజున బేవూర్ బీజాపూర్ జిల్లా బొంబాయి ప్రెసిడెంట్షియల్ ప్రస్తుతం కర్ణాటకలోని భాగం కోర్టు జిల్లాలో ఉన్నది భారతదేశం మరణము, 2 డిసెంబర్ 1950 వయసు 62 సంవత్సరంలో జీవిత భాగస్వామి రుక్మిణి బేవూర్ సంతానం గోపాల్ గురునాథ్ విద్యా కేం బ్రిడ్జి విశ్వవిద్యాలయం వృత్తి నిర్వాహకుడు వృత్తి ప్రభుత్వ ఉద్యోగి జీవిత ప్రారంభం మరియు విద్య ఈ ఇంటి పేరు అప్పట్లో పాత బొంబాయి ప్రెసి డెన్సిలోని బీజాపూర్ జిల్లాలో భాగంగా ఉండి ఇప్పుడు ఉత్తర కర్ణాటకలోని భాగం జిల్లాలో ఉన్న బేవూరు గ్రామం నుండి వచ్చింది గురునాథ్దేవూర్ 1888 నవంబర్ 20 రోజున అక్కడ ఒక దేశస్థ మాధవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన పూణేలోని దక్కన్ కళాశాలలో అప్పట్లో బొంబాయి విశ్వవిద్యాలయంలో భాగంగా ఉండేది బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని పొంది దక్షిణ ఫెలోషిప్ ను గెలుచుకున్నాడు అతని క్రైం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి ఆ తరువాత ఇండియన్ సివిల్ సర్వీస్ ఐసిఎస్ ప్రవేశ పరీక్షలు ఉత్తీర్ణులయ్యాడు 1921లో సెంట్రల్ ప్రివెన్సీస్ లీడర్లు ఐసిఎస్ లో చేరాడు ఒక సంవత్సరం జిల్లా సేవ తర్వాత ఆయన 1922లో పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్ విభాగానికి బదిలీ అయ్యాడు ఆయన పాట్నా నాగపూర్ మరియు బొంబాయిలలో పోస్ట్మాస్టర్ జనరల్ గా పనిచేశాడు 1932లో కింగ్స్ బర్తడే ఆనర్స్ లిష్టులో ఆయనకు సిఐఈ బిరుదు లభించింది 1934లో ఆయన భారత దేశ పోస్టు మరియు టెలిగ్రాఫ్ విభాగానికి డైరెక్టర్ జనరల్గా నియమితులయ్యాడు ఐదు సంవత్సరాలు తర్వాత ఆయనకు నైట్ హోల్డ్ 20 జోన్ 1939 రోజున సిమ్లా లోని వైస్ ఏరియా ఎల్ లాడ్జిలో భారత వైస్రాయ్ లాడ్జ్ లేని తో చేత అధికారికంగా నైట్ బ్యాచిలర్గా నియమించబడ్డాడు ఆయన తపాలా మరియు వైమానిక శాఖ కార్యదర్శిగా నియమితులయ్యాడు రెండవ ప్రపంచ యుద్ధం యొక్క ఒత్తిళ్లు మరియు క్విట్ ఇండియా ఉద్యమం వల్ల కలిగిన అంతరాయాలు ఉన్నప్పటికీ దేవుడు బ్రిటన్ యొక్క భారత సామ్రాజ్యం యొక్క కమ్యూనికేషన్ల మౌనిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించినాడు భారత దేశంలో యుద్ధం యొక్క ఆర్థిక వాణిజ్య పారిశ్రామిక మరియు సరఫరా సంబంధిత సమస్యలను నిర్వహించే బాధ్యత కలిగిన భారతీయ నిర్వాహకులకు ఉన్నత వర్గమైన ఫైనాన్స్ అండ్ కామర్స్ పూల్ ఎఫ్ సి పి లో దేవూరు సిడి దేశముఖ్ ఎన్ ఆర్ పిళ్ళై వై ఎన్ సుఖంకర్ ఆర్కే నెహ్రూ హెచ్ఎం పటేల్ ఎస్ జగన్నాథన్ వంటి ఇతరులతో పాటు సభ్యుడుగా ఉన్నాడు 1946లో అతను లార్డ్ ఆధ్వర్యంలోని వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో సభ్యుడిగా బ్రిటిష్ రాజ్ యొక్క శిఖరాగ్రహానికి చేరుకున్నాడు మరియు 1946 నూతన సంవత్సర గౌరవాల జాబితాలో కెసిఐ ఈ నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్గా నియమించబడ్డాడు తపాలా పని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి బేవూర్ టైం టెస్ట్ అనే సూత్రాన్ని పేవు రూపొందించినాడు టేలర్ యొక్క టైం అండ్ మోషన్ అధ్యాయనాల మాదిరిగానే 1929లో తపాలా శాఖ కోసం ఆయన రచించిన ఒక నివేదిక ఆధారంగా ఇది రూపొందించబడింది విమానయానం 1944లో ఆయన చికాగోలో జరిగిన ఐసిఏఓ సమావేశంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించినాడు ఆయన ఐక్యరాజ్యసమితి రవాణా మరియు సమాచార కమిషన్ లో కూడా సభ్యుడుగా ఉన్నాడు సర్ గుర్నాథ్ బేవూర్ 1950 డిసెంబర్లో అనుకోకుండా మరణించినాడు అతని పెద్ద కుమారుడు మాధవ్



Gurunath Venkatesh Bewoor on a 1989 stamp of India

Director-General of Posts and Telegraphs Department

రాయల్ మిలటరీ అకాడమీ సాండ్ హోర్ట్ నుండి పట్టబదుడయ్యాడు మరియు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో మరణించినాడు అతని చిన్న కుమారుడు గోపాల్ గురునాథ్దేవూర్ 1970 నుండి 1975 వరకు ఆర్మీ చీఫ్ గా ఉన్నారు ఈరోజు గురునాథ్ వెంకటేష్ బేవూర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపదిక యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

చుక్కా రామయ్య గారి 101 వ జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త సామాజిక ఉద్యమకారుడు ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న పెద్దలు చుక్కా రామయ్య గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 24 రోజున తెలంగాణ చెందిన ప్రముఖ విద్యావేత్త సామాజిక ఉద్యమకారుడు మాజీ శాసనమండలి సభ్యుడు జనగామ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించిన ఇతను ఐఐటి శిక్షణ కేంద్రం స్థాపించడం కోసం హైదరాబాద్కు వచ్చాడు ఐఐటి శిక్షణలో మంచి పేరు సంపాదించి ఐఐటి రామయ్య అని పేరు తెచ్చుకున్నాడు హైదరాబాద్లోని నల్లకుంటలో ఈ శిక్షణ కేంద్రం ఉంది శాసనసభ మండలి సభ్యుడు పదవీకాలం 30 మార్చ్ 2007 నుండి 29 మార్చి 2013 వరకు నియోజకవర్గం వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం వ్యక్తిగత వివరాలు జననము 24 రోజున ప్రస్తుతం వయస్సు 100 సంవత్సరములు వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించిన జీవిత భాగస్వామి లక్ష్మీబాయి నివాసం హైదరాబాద్ వృత్తి ఐఐటి శిక్షకులు సామాజిక ఉద్యమకారుడు మాజీ శాసనమండలి సభ్యుడు మతం హిందు మతం ఆయన 26 జూన్ 20 25 రోజున పివి నరసింహారావు గౌరవ పురస్కారాన్ని అందుకున్నాడు బాల్యం విద్యా ఉద్యోగం 20 నవంబర్ 1925 రోజున జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో జన్మించినాడు తల్లిదండ్రుల పేర్లు నరసింహ అనంతరామయ్య తండ్రి పురోహిత్యం చేసేవాడు రామయ్యకు ఇద్దరు చెల్లెళ్లు ఒక తమ్ముడు రామయ్య 14 ఏళ్ల వయసులో ఉండగా తండ్రి మరణించినాడు రామయ్య తన స్వస్థలమైన గూడూరులో మూడవ తరగతి వరకు చదివినాడు డిగ్రీ ఎమ్మెస్సీ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశాడు హైదరాబాద్ సంస్థానంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు నిజాం కు రజాకాలకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్ళినాడు అస్పృశ్య త్య వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నందుకు వాళ్ల కుటుంబాన్ని మిగతా బ్రాహ్మణులు వెలివేశారు జనగామ జిల్లా జనగామలో ఉపాధ్యాయుడుగా చేరి తెలంగాణలోని అనేక పాఠశాలలో పనిచేసినాడు 1983లో నాగార్జునసాగర్ లోని రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాలిగా పదవి విరమణ చేసినాడు ఉద్యోగంలో ఉండగా ఉపాధ్యాయ సంఘాల్లో చురుకుగా పాల్గొనేవాడు ఐఐటి రామయ్య నాగన్న సాగర్ పాఠశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న ఇతను ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 58 ఏళ్లకు పదవి విరమణ చేయవలసి ఉండగా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఉద్దేశంతో 1983లో ముందస్తు పదవీ విరమణ చేశారు దాంతో అతనికి ప్రభుత్వం చే ఆమోదించబడిన పింఛను ఇతర ఫలాలు రాలేదు దీనివలన జీవన భృతికి మార్గాలు చూసుకోవలసి వచ్చింది నిర్మల్ జిల్లా బాసరలోని సరస్వతి ఆలయానికి వెళ్లి భవిష్యత్తు ఆలోచిస్తూ ఒక వారం పాటు ఉన్నాడు తిరిగి ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తినే కొనసాగించాలని అక్కడే నిర్ణయం తీసుకున్నాడు వివిధ మన అనంతరం సాధించిన తన విజయాలను అతని బాసర సరస్వతి దేవి ఆలయానికి ఆపాదిస్తాడు అతని కుమార్తె ఐఐటి కి ఎంపికైంది అడ్మిషన్లు జరుగుతున్నప్పుడు అక్కడ ఎంపికైన వారిలో తెలుగువారు చాలా తక్కువగా ఉంటున్నారని గ్రహించిన రామయ్య తనే తెలుగు విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు హైదరాబాద్ నల్లకుంటలో స్థిరపడి ఐఐటి జేఏఈ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గణితం బోధించడం మొదలుపెట్టినాడు మొదటి గ్రంథంలో ఎనిమిది మందిలో ఎవరు ఎంపిక కాలే అయినా నిరాశపడక ఆ విద్యార్థులు ప్రవేశ పరీక్షలో చక్కటి విజయాలను సాధించడంతో చాలా ప్రఖ్యాతి పొందినారు ఆ రకంగా చుక్కారామయ్య విద్యాసంస్థ బాగా వృద్ధి చెందింది ఈ సంస్థ నుండి వేలాది విద్యార్థులు ఐఐటీలో ప్రవేశించినారు రామయ్య ఇనిస్టూట్లో చేరేందుకు ఒక ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదలుపెట్టినాడు ఆ పరీక్షల కోసం శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా సంస్థలు కూడా స్థాపించబడ్డాయి ఐఐటి ప్రవేశ పరీక్షలు తన సమస్త సాధించిన విజయాల కారణంగా చుక్కారామయ్య ఐఐటి రామయ్య గా ప్రసిద్ధి చెందినాడు. భారత ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఐఐటిని మంజూరు చేసినప్పుడు చుక్క రామయ్య దాని బాసరలో స్థాపించారని కోరి దానికై తీవ్ర ప్రయత్నం చేసిన అయితే వివిధ సౌకర్యాల రీత్య ప్రభుత్వం దాని హైదరాబాదులోనూ నెలకొల్పింది ఇతర జ్ఞాపకం విద్యావిషయకంగా రామయ్య అనే పుస్తకాలను



రచించినాడు 2007లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సమర్థిస్తూ ఉద్యమించినాడు. ఈరోజు చుక్కా రామయ్య గారి 101 జన్మదినం సందర్భంగా వారికి శతకోటి వందనాలు సమర్పిస్తూ మీరు నిండు నూరేళ్లు జీవించినందుకు మీ పాదాలకు వందనాలు సమర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత టీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

అప్పుల బాధతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య....

మహాన్ న్యూస్,దుబ్బాక, నవంబర్ 20:



చేసిన అప్పులు తీర్చే మార్గం లేక జీవితం మీద విరక్తి చెందిన ఒక వ్యక్తి గడ్డిమందు తాగి, అనంతరం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మండలం కమ్మరపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తిరాజు తెలిపిన వివరాల ప్రకారం కమ్మరపల్లి గ్రామానికి చెందిన పంబల గణేష్ (41) గ్రామంలో వ్యవసాయం చేస్తూ, భార్యాపిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల వ్యవసాయ పనుల నిమిత్తం ఒక ట్రాక్టర్ ను ఈఎంఐ లో కొనుగోలు చేశాడు. దానితోపాటు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు లోన్ తీసుకున్నాడు. వ్యవసాయ పనులు సరిగ్గా లేకపోవడంతో ఈఎంఐలు, ఇంటి లోన్లు చెల్లించలేక, గత కొంతకాలంగా గణేష్ తనలో తాను బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న గుడిసెలో గడ్డి మందు తాగి, అక్కడే దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలానికి వెళ్ళిన భర్త ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పొలం వద్దకు వచ్చి చూడగా, పొలం వద్ద ఉన్న గుడిసెలో ఉరి వేసుకున్న స్థితిలో గణేష్ మృతదేహం గుర్తించారు. అనంతరం జరిగిన ఘటనను గ్రామస్తులకు, పోలీసులకు చేరవేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య కనకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్వర్గీయులు సావిత్రి దేవి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు యోగి ఆదిత్యనాథ్ గారి మాతృమూర్తి మరణం విషాదకరం దిబ్భాంతి వ్యక్తపరుస్తూ కర్నాటి



స్వర్గీయులు సావిత్రి దేవి గారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవ యోగి ఆదిత్యనాథ్ గారి మాతృమూర్తి మరణ వార్త విని తీవ్ర దిబ్భాంతి వ్యక్తపరుస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు స్వర్గీయులు సావిత్రి దేవి గారు వారి యొక్క వయస్సు నేటికీ 91 సంవత్సరములు అనగా సంపూర్ణ ఆయుష్షుతో మరణించిన మాతృమూర్తి సావిత్రి దేవి గారికి పాదాభివందనాలు తెలుపుతూ మీరు ఒక వజ్రం వంటి బిడ్డను కన్న తల్లిగా కన్నీటి ధారలతో సంతాపం ప్రకటిస్తూ మీ యొక్క క్రమశిక్షణలో మీ యొక్క పెంపుడులో యోగి ఆదిత్యనాథ్ గారిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న ఉత్తరప్రదేశ్ ప్రజానీకానికి అభినందనలు తెలుపుతూ రెండు పర్యాయాలు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు అందించిన యోగి ఆదిత్యనాథ్ గారు వారి యొక్క మాతృమూర్తి ఈరోజు మరణం చాలా విషాదకరం సంపూర్ణ ఆరోగ్యంతో సంపూర్ణ ఆయుష్షుతో 91 సంవత్సరములు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఈరోజు భగవంతుని సన్నిధిలో చేరినందుకు భగవంతుడికి విన్నపం సావిత్రి దేవి గారిని మీరు స్వర్గ లోకంలోకి తీసుకువెళ్లాలని వారి యొక్క ఆత్మ శాంతించాలని మరియు సావిత్రి దేవి గారి కుటుంబ సభ్యులకు ముఖ్యంగా వారి కొడుకులకు కోడళ్ళకు మనవళ్ళు మనవరాళ్లు యావత్తు కుటుంబ సభ్యులను భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం సావిత్రి దేవి గారు మరొక్కసారి మీ ఆత్మ శాంతించాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గ లోక ప్రాప్తిరస్తు, మీ కర్నాటి

కేశవ చంద్రసేన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

కేశవ చంద్రసేన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 19 నవంబర్ 1838 రోజున మరణము , 8 జనవరి , 1884 రోజున హిందూ తత్వవేత్త సంఘసంస్కర్త అతను హిందూ ఆలోచన చట్టంలోకి క్రైస్తవ వేదాంతాన్ని చేర్చడానికి ప్రయత్నించినాడు బ్రిటిష్ ఇండియాలోని బెంగాల్ ప్రెసి డెన్సీలోని హిందువుగా జన్మించిన అతను 1856లో బ్రాహ్మణ సమాజం సభ్యులయ్యాడు కానీ 1866 లో దానిలోంచి విడిపోయి భరత వర్షీయ బ్రాహ్మణ సమాజం అను స్థాపించినాడు బ్రహ్మ సమాజం మాత్రం దేవేంద్రనాథ్ ఠాగూర్ నాయకత్వంలో కొనసాగింది 1905లో మరణించేవరకు ఆయనే నాయకత్వం వహించినాడు 1878 లో అతని కుమార్తెకు బాల్యవివాహం చేయడంతో అతని అనుచరులు అతనిని విడిచి పెట్టారు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అతడు చేసిన ప్రచారంలోని గొల్లతనాన్ని బయటపెట్టింది తరువాత తన జీవితంలో అతను రామకృష్ణ పరమహంస ప్రభావానికి లోనయ్యాడు క్రైస్తవ మతం వైష్ణవ భక్తి హిందూ ఆరాచాలని ప్రేరణ పొందిన సమకాలీన కొత్త వ్యవస్థను స్థాపించినాడు బాల్యం విద్యాభ్యాసం కేశవ్ చంద్రసేన్ 19 నవంబర్ 1838 రోజున కలకత్తాలోని సంపన్న కాయేస్త కుటుంబంలో జన్మించినాడు అతని కుటుంబం మొదట హుగ్లీ నది ఒడ్డున ఉన్న గారి గ్రామానికి చెందినది తన తాత రామ్ కమల్సేన్ 1783 నుండి 184 సతీష్ సహగమనాన్ని సమర్థించే వ్యక్తి తవ నా జీవితాంతం రామ్మోహన్ రాయ్ కు వ్యతిరేకించినాడు రాయి అతడికి పది సంవత్సరాల వయసులోనే తండ్రి థియరీ మోహన్ మరణించినాడు దాంతోసేన్ తన మామయ్య వద్ద పెరిగినాడు బాలుడిగా అతను బెంగాలీ పాఠశాలలో చదివినాడు తరువాత 1845లు హిందూ కళాశాలలో చేరినాడు ఉద్యోగ వ్యవహారాలు 1855లో అతను శ్రామికుల పిల్లల కోసం ఒక సాయంకాల పాఠశాలలు స్థాపించినాడు ఇది 1858 వరకు కొనసాగింది 1855 అతను గుడ్విల్ ఫ్రేటర్నరీటికీ కార్యదర్శి అయ్యాడు విధి యునిటోరియన్ రేవా చార్లెస్ డాల్ అనే క్రిస్టియన్ మిషనరీ రేవా గేమ్స్ లాంగ్ లకు చెందిన వాసుని లాడ్జ్ రేవా జేమ్స్ లాంగ్ అదే సంవత్సరం బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ను స్థాపించడానికి సేమ్ కు సహాయం చేసినాడు ఈ సమయంలో అతను బ్రహ్మ సమాజం ఆలోచన పట్ల ఆకర్షితుడయ్యాడు కేశవ్ హుస్సేన్ 1854లో కొంతకాలం పాటు ఏసియాస్టిక్ సొసైటీ కార్యదర్శిగా నియమితులయ్యాడు కొంతకాలం తర్వాత సేమ్ బ్యాంక్ ఆఫ్ బెంగాల్లో గుమస్తాగా కూడా పనిచేశాడు కానీ సాహిత్యం తత్వశాస్త్రాలకు పూర్తిగా అంకితమయ్యేందుకు తన పదవికి రాజీనామా చేసినాడు ప్రొఫెసర్ హోమం ఇలా రాశాడు భావవేల పూరి తుడై భక్తి సమన్వితుడై ధారాగా ప్రసంగించగల శక్తి గల కేశవరావు నిస్సార్థమైన బ్యాంకు క్లార్కు పనిని భరించలేకపోయాడు కొద్ది కాలంలోనే తన సామర్థ్యాలకు సరిపడే మరింత అనుకూలమైన క్షేత్రాన్ని కోరినాడు అని అన్నాడు 1859 లో అధికారికంగా బ్రహ్మ సమాజంలో చేరినాడు బ్రహ్మ సమాజం 1857లో సే నో మళ్లీ కలర్ కు ఉద్యోగం తీసుకున్నాడు ఈసారి బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు జుగ్జేంద్రనాథ్ ఠాకూర్ కు ప్రైవేట్ కార్యదర్శిగా ఆ విధంగా బ్రాహ్మ సమాజంలో కూడా చేరినాడు 1859 లో సేమ్ మహమ్మద్ సమాజం యొక్క సంస్థ గత పనులకు అంకితం అయ్యాడు 1862లో ఏమైందిరాకూర్ ఆధ్వర్యంలో పనిచేసినాడు హేమేంద్రనాద్ టాగూర్ బ్రాహ్మణ ఇతరులు అయినప్పటికీ గతంలో క్షుద్ర అంటరానివాడు అయినప్పటికీ దాని ఆరాధన గృహాలలో ఒకదానికి ఆశ్చర్యంగా నియమితులయ్యాడు 1858 లో కుటుంబ పెద్ద ఇంట్లో లేని సమయంలో కులుటోలలోని తన ఇంటిని విడిచిపెట్టి ఠాగూర్ కుటుంబానికి చెందిన జొరా సంకో హౌస్ లో ఆశ్రమం పొందినాడు. 1862లో సేన్ అల్బర్ట్ కాలేజీని స్థాపించడంలో సహాయపడ్డాడు కలకత్తా బ్రహ్మ సమాజపు వార పత్రిక అయినా ఇండియన్ మిర్రర్ కోసం వ్యాసాలు రాశాడు దీనిలో సామాజిక నైతిక విషయాలను చర్చించేందుకు 1863లో ఆయన బ్రహ్మ సమాజం వెండికేటెడ్ రాశాడు అతను క్రైస్తవ మతాన్ని తీవ్రంగా విమర్శించినాడు ప్రాచీన హిందూ వనరులను ఉపయోగించడం ద్వారా వేదాల అధికారం ద్వారా హిందూ మతాన్ని పునరుద్యోగం చేయడానికి బ్రహ్మ సమాజం ఉద్దేశించినట్లు ఉపన్యాసాలు చేస్తూ దేశమంతా పర్యటించినాడు అయితే 1865లో నాటికి క్రైస్తవ సిద్ధాంతం మాత్రమే హిందూ సమాజానికి కొత్త జీవితాన్ని తీసుకురాగలదని సేమ్ నమ్మినాడు. 1865 నవంబర్లో బ్రహ్మ మొత్తంలోకి క్రైస్తవ పద్ధతులపై దాని వ్యవస్థాపకుడు దేవేంద్రనాథ్ ఠాగూర్తో బహిరంగంగా విభేదించి బ్రహ్మ సమాజం నుండి బయటపడ్డాడు తర్వాత సంవత్సరం 1866 లో యూనిటీ బోధకులు చార్లెస్ డాల్ కోసం అతను మరొక్కసారి సమస్త భారత వర్షీయ బ్రాహ్మణ సమాజంలో దాని ప్రధాన కార్యదర్శిగా



కేశవ చంద్ర సేన్

దానికి అధ్యక్షుడిగా దేవుడు చేరాడు బ్రహ్మ సమాజంలోనికి సేమ్ చెప్పించిన క్రైస్తవ బోధనలు నుండి ఠాకూర్ ప్రక్షాళన చేశాడు సేమ్ సమస్త నుండి వేరుగా కనబడేందుకుగాను దానికి అది బ్రాహ్మణ సమాజం అని వర్ణించడాన్ని ప్రోత్సహించినాడు ఈరోజు కేశవ చంద్రసేన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సూపర్ చేతులు మీ కర్నాటి

కాలేజీకి రాకుంటే అడ్మిషన్లు తొలగిస్తాం

హాజరు శాతం పెంచడానికిఅధ్యాపకుల కృషి



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :20-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ నియోజకవర్గం లోకేశ్వరం మండల్ లో గురువారము ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు హాజరు శాతాన్ని పెంచేందుకు విద్యార్థుల ఇండ్లబాట పట్టారు విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వెళ్తున్నామని చెప్పి తరగతులకు హాజరవడం లేదన్నారు సెల్ ఫోన్ మాయలో పడి అనవసరపు కాలయాపన చేస్తూ చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నారని వ్యాసనాలకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నిత్య తరగతులకు వచ్చేలా చూడాలని వాళ్లు ఏం చేస్తున్నారు ఓ కంట కనిపెట్టాలని సూచించారు సమాజంలో చదువు అవశ్యత తెలిపి విద్యార్థులలో ఆసక్తి పెరిగేలా గ్రామాల అధ్యాపకు లు సర్పంచులు ప్రజాప్రతినిధులు మైకుల ద్వారా దండోరా వేయించాలని కోరారు అధ్యాపకులు ఊరూ ఊరుతిరుగుతూ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు తేదీ పరీక్షల టైం టేబుల్ విడుదలైనది జనవరిలో ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నాయని ప్రతిరోజు విద్యార్థులకు కళాశాలకు పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌతమ్ సార్ విట్టల్ సార్ వినోద్ సార్ మహేందర్ సార్ పాల్గొన్నారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

వివిధ వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.





నవంబర్ 20. ఎం. నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పటాన్చెరు మార్కెట్ దర్గాలో నిర్వహించిన పవిత్ర గ్యార్వి వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మార్కెట్ యార్డులో ఉన్న మార్కెట్ దర్గాలో జాంగీర్ పంతులు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర గ్యార్వి కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు కేవలం భక్తికి మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండటమే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు. అలాగే పటాన్చెరువు ూఒ= గార్డెన్స్ లో నర్సింగ్ మరియు శిరీష వివాహ వేడుకకు హాజరైన మాద్రి పృథ్వీరాజ్ గారు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. పటాన్చెరు ప్రాంతం ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా ఐక్యతకు, మత సామరస్యానికి నిలయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మత పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మెట్టు ఎల్లేష్ యాదవ్, మెట్టు కళ్యాణ్ యాదవ్...



నవంబర్ 20. ఏం. నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పటాన్చెరు నియోజకవర్గ పరిధితో పాటు వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు వివాహ



వేడుకలు, శుభకార్యాలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మెట్టు ఎల్లేష్ యాదవ్ గారు, మెట్టు కళ్యాణ్ యాదవ్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఐశామీర్‌పేట తుమ్మకుంటలో సదానంద ఉ కీర్తి గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. నాగోల్ లోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో సాయి చంద్ర ఉ శ్రావణి గార్ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



పటాన్చెరులోని ూఒ= గార్డెన్స్‌లో నర్సింగ్ రావు గౌడ్ ఉ శిరీష గార్ల వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ నివాసి ధరమ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్నారు.-ఈ సందర్భంగా మెట్టు ఎల్లేష్ యాదవ్ గారు మాట్లాడుతూ, శుభకార్యాలు కుటుంబాల్లో ఆనందాన్ని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వారు నిర్వహించే వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకల పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.



మహాను న్యూస్ నవంబర్ 20 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. గాజులరామారం:... గాజులరామారం పరిధిలోని శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న కార్తీక పౌర్ణమి వేడుకలకు సంబంధించిన పోస్టరును కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక అభిషేకాలు అర్చనలు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు అన్నదాన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి దైవ కృపకు పాతులు కావాలని కోరారు అదేవిధంగా కార్తీక పౌర్ణమి రోజున దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసే ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం కూడా నిర్వహించుచున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , పాండు గౌడ్, కూన జై కుమార్ గౌడ్ దేవస్థాన కమిటీ సభ్యులు ఇంద్రసేన గుప్తా, ఇంద్రసేనారెడ్డి, శ్రీరాములు, ఆర్ యాదగిరి, నరసింహారెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరి ఆకలి తీరడం లేదో దేశానికి తెలుసు!

ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. పారిశ్రామికవేత్తలకు పన్ను రాయితీలు కల్పించినప్పటికీ ఉద్యోగుల జీతాలు పెంచడం, కొత్త ఉద్యోగాల కల్పనలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్న ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అసలు ఎవరి ఆకలి తీరడం లేదో దేశ ప్రజలకు తెలుసంటూ ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, కార్పొరేట్ రంగానికి కల్పిస్తున్న ప్రయోజనాలపై ప్రశ్నలు సంధించారు.

మోదీ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

దిల్లీలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) శతాబ్ది సదస్సులో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. పారిశ్రామికవేత్తలపై ప్రధాని చేసిన వ్యాఖ్యలు వారి తప్పులను ఎత్తిచూపడం కాదని, ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టినట్లుగా ఉన్నాయని విమర్శించారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, గనులు, అడవులు, విద్యుత్, బొగ్గు, రహదారులు వంటి కీలక రంగాలు కొందరి చేతుల్లో కేంద్రీకృతమయ్యాయని ఆరోపించారు. ఇంతటి ప్రయోజనాలు పొందుతున్న సంస్థలు ఎన్ని

మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం.

మహాను న్యూస్ నవంబర్ 20 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. మేడ్చల్ జిల్లా:... ఈరోజు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి గారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వం విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ శ్రీ విజయేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీ మన్నె రాజు పాల్గొన్నారు అలాగే పలువురు ముఖ్య చైర్మన్లు, కమిషనర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ మన్నె రాజు మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప పథకమని ప్రజల జీవితాల్లో భద్రతకు ఎంతగానో ద్రోహతపడుతుందని తెలియజేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేయడం అభినందనీయం.

చిత్రపటంలో స్థానిక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద,... మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్.



మహాన్ న్యూస్ సెప్టెంబర్ 20 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. జగదీర్ గుట్ట:-- జగదిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో 24--11--2026 ఉదయం 6 గంటలకు నిర్వహించే జగదిరిగుట్ట క్షేత్రగిరి ప్రదక్షణ వాల్ పోస్టర్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద ఈరోజు ఆవిష్కరిస్తున్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు జైహింద్, పార్టీ అభిమానులు పార్టీ కార్యకర్తలు క్రియాశీల నాయకులు వివిధ బస్తీల నాయకులు మరియు సంఘ నాయకులు వీరితోపాటు జగదిరిగుట్ట కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

: నీలం మధు ముదిరాజ్..

నిన్న హెలిప్యాడ్ వద్ద సీఎంకి ఘనస్వాగతం పలికి

ఆయనతో కలిసి పాదయాత్ర చేసిన నీలం..









నవంబర్ 20.ఎం. నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. సిద్దిపేటలో గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం పలికిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. సభకు భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజల మధ్య సీఎం రేవంత్ రెడ్డితో కలిసి నీలం పాదయాత్ర చేసారు. ప్రజలకు అభివాదం చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భరోసా కల్పించేలా ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. సిద్దిపేట సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని నీలం మధు అన్నారు.

చేయూత పెన్షన్ లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ: 20-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని రంజని తండా లో శుక్రవారం చేయూత పెన్షన్ ప్రొసీడింగ్ కాపీలను రంజని గ్రామ సర్పంచ్ కవితా బాయి,ఉప సర్పంచ్ రంగారావు లబ్దిదారులకు పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లకు సంబంధించిన పత్రాలను అందజేసి, అర్హులైన ప్రతి లబ్దిదారులకు ఆర్థిక భరోసా కల్పించడమే పథకం లక్ష్యమని తెలిపారు.పెన్షన్ పత్రాలు అందుకున్న లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ తేదీ: 20: 11: 2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం పార్డీ(బి), మాలేగాం గ్రామ పంచాయతీలలో ప్రారంభమైంది. పైలెట్ ప్రాజెక్టు గా ఈ రెండు గ్రామాలను ఎంపిక చేసినట్లు ఎం.పీ. ఓ. భీమేష్ తెలిపారు. మండలంలోని 42గ్రామ పంచాయితీలకు 26 క్లస్టర్లు ఏర్పాటు చేసి, 3 దశల్లో నెల రోజుల పాటు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డు, ఫోన్ తీసుకుని రావాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు తొందరగా పూర్తి చేయాలి...

హౌసింగ్ పీ.డీ శ్రీ నివాస్.

(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ:20-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని హల్డా, కుబీర్ గ్రామాలలో హౌసింగ్ పీ. డీ.శ్రీనివాస్ పర్యటించారు.గ్రామాలలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్దిదారులు పనులను తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు .నిర్మాణాల్లో ఆలస్యం చేయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం నూతన తహశీల్దార్ భవనాన్ని,సీ.సీ రోడ్లు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఆయన వెంట ఎం.పీ.డీ.ఓ.భూమారావు తదితరులు ఉన్నారు.